ChimataMusic.com
Patha Patala Parnasala

# గడసరి అమ్మాయి.. నడుమొక సన్నాయి

చిత్రం: కన్నవారిల్లు (1978)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: ఆది నారాయణరావు

గీత రచయిత:

---

పల్లవి:

గడసరి అమ్మాయి.. నడుమొక సన్నాయి

గడసరి అమ్మాయి.. నడుమొక సన్నాయి

చేతికంది చిలిపిగ నవ్విన వేళలలో

ఏమౌనో? మరేమౌనో??

ఎదలో సరిగమలెదురవును!

ChimataMusic.com
Patha Patala Parnasala

అల్లరి అబ్బాయి.. ఒళ్ళంత బడాయి

అల్లరి అబ్బాయి.. ఒళ్ళంత బడాయి

కన్నెపిల్ల కనులను తడిమిన వేళలలో

ఏమౌనో? మరేమౌనో??

ఎదలో తకధిమి మొదలవును!

చరణం 1:

ఏవో ఏవో కలలే.. వస్తుంటే.. వస్తుంటే

ఆ కలలే విరులై వలపుల రెమ్మల పూస్తుంటే.. విరబూస్తుంటే

నీవే నీవే కలగా.. వస్తుంటే.. వస్తుంటే

ఆ కలలో ఝల్లుగ వెన్నెల తొలకరి పడుతుంటే.. గిలిపెడుతుంటే

ఏమౌనో? మరేమౌనో??

రేయికి నిదురే కరువౌను..

అల్లరి అబ్బాయి.. ఒళ్ళంత బడాయి

కన్నెపిల్ల కనులను తడిమిన వేళలలో

ఏమౌనో? మరేమౌనో??

ఎదలో తకధిమి మొదలవును!

<u>చరణం 2:</u>

మనసూ మనసూ లతలై పెనవేస్తే.. పెనవేస్తే

ఆ అల్లిక కోసం పెళ్ళి ముహూర్తం తలపెడితే.. అది త్వరపెడితే

ఆలూ మగలై ఒకటై మనముంటే.. మనముంటే

నీ ఒడిలో బాబు బుడిబుడి నవ్వులు వినబడితే.. నను నిలబెడితే

ఏమౌనో? మరేమౌనో??

మళ్ళీ పల్లవి మొదలవును..

అల్లరి అబ్బాయి.. ఒళ్ళంత బడాయి

అల్లరి అబ్బాయి.. ఒళ్ళంత బడాయి

కన్నెపిల్ల కనులను తడిమిన వేళలలో

ఏమౌనో? మరేమౌనో??

ఎదలో తకధిమి మొదలవును!

ChimataMusic.com
Patha Patala Parnasala